ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.01.2026 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్నప్పుడే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

2. దేశంలో డిజిటల్ ఇండియా, అంకుర పరిశ్రమల వృద్ధి, యువత భాగస్వామ్యం వంటి అంశాలు భవిష్యత్ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

3. లోహ్రీ, మకర సంక్రాంతి , పొంగల్, మాఘ్ బిహు పండుగల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు అలుముకుంటుందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**VP - DRUGS**

దేశ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్నప్పుడే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. ఈరోజు ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్వహించిన మాదకద్రవ్య రహిత క్యాంపస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ... ఈ ప్రచారం ప్రభుత్వ 'నషా ముక్త్ భారత్ అభియాన్' కు అనుగుణంగా ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అనేది ఒక సామాజిక సవాల ని, ఇది ప్రజారోగ్యానికి

ఆందోళనకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రచారంలో పాల్గొని అందరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. మాదకద్రవ్యాలు మనుషుల శారీరక , మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని రాధాకృష్ణన్ హెచ్చరించారు.

**BYTE - CP Radhakrishnan**

**NSD**

**VIKSIT BHARAT YOUNG LEADERS DIALOGUE 2026**

డిజిటల్ ఇండియా, అంకుర పరిశ్రమల వృద్ధి, యువత భాగస్వామ్యం కలిసి దేశ భవిష్యత్తును మారుస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026' ముగింపు సదస్సులో ప్రసంగిస్తూ మోదీ... యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తల సహకారంతో సృజనాత్మక, సాంకేతిక రంగాల్లో దేశం వేగవంతమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా - సరికొత్త క్రియేటర్ల వర్గాలను సృష్టించిందని, ఇది సంస్కృతి , సృజనాత్మకతతో కూడిన 'ఆరెంజ్ ఎకానమీ ' అసాధారణ వృద్ధికి దోహదపడుతోందని చెప్పారు."

**S/B-PM MODI-ORANGE ECONOMY**

**NSD**

## GUJ-AMIT SHAH VISIT

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గుజరాత్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభి స్తారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఉత్తరాయణ వేడుకల్లో పాల్గొంటారు. ఈరోజు పర్యటన తొలి రోజున, గాంధీనగర్, మాన్సా లోని ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీలో కొత్తగా నిర్మించిన క్రీడా సముదాయాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. ఆ తర్వాత , పెథాపూర్‌లో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలోని BSL-4 బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ కు భూమిపూజ చేస్తారు. మధ్యాహ్నం, అహ్మదాబాద్ లోని సనతల్ లో 'ఫార్మాస్యూటికల్ అకాడమీ ఆఫ్ గ్లోబల్ ఎక్సలెన్స్ 'కు మంత్రి

శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఆనంద్‌లో చరోతార్ విశ్వవిద్యాలయ 15వ స్నాతకోత్సవానికి హాజరై, సంత్రామ్ ఆలయంలో పూజలు చే స్తారు. రేపు, అహ్మదాబాద్‌లోని శ్రీ జగన్నాథ ఆలయంలో పూజలు చేస్తారు . అనంతరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి గాలిపటాల పండుగ వేడుకల్లో పాల్గొంటారు. పర్యటన చివరి రోజున, అహ్మదాబాద్‌లో ఆది శంకరాచార్య సమగ్ర గ్రంథావళి విడుదల కార్యక్రమానికి అమిత్ షా హాజరవుతారు."

**NSD**

## GUJ-SHIVRAJ SINGH CHOUHAN

గుజరాత్‌లో ఈరోజు జరిగే ఆత్మనిర్భర్ హనోల్ మహోత్సవ్-2026 లో కేంద్ర వ్యవసాయ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొం టారు. భావ్‌నగర్ జిల్లా , హనోల్ గ్రామంలో ఈ ఉత్సవం జరుగుతోంది. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ దార్శనికతకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదర్శ గ్రామం ఆలోచనకు హనోల్ ఒక ఉదాహరణగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో రైతులు , స్వయం సహాయక సంఘాల మహిళలు , యువతతో మంత్రి ముఖాముఖి చర్చలు జరుపుతారు. వ్యవసాయ రంగంలో ఆవిష్కరణలు , స్వయం సమృద్ధి గల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపై చర్చిస్తారు.

**NSD**

### RAJNATH-MEDICAL CAMP

లక్షద్వీప్‌లో ఏర్పాటు చేసిన మల్టీ-స్పెషాలిటీ సంయుక్త వైద్య సేవల శిబిరాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రా రంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... భారత నౌకాదళం నిర్వహిస్తున్న ఈ భారీ వైద్య శిబిరం , మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం నాణ్యమైన ఆరోగ్య సేవలను చేరువ చేయాలనే ప్రభుత్వ నిబద్ధతను చాటిచెబుతోందని అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, వ్యాధిని ముందస్తుగా గుర్తించడం, సరైన సమయంలో వైద్య సలహాలు అందించడం , తక్షణ వైద్య సహాయం, ఉచిత

మందుల పంపిణీ వంటి చర్యలు ద్వీపవాసుల దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

**BYTE-RAJNATH SINGH**

**NSD**

**VAISHNAW - CRITICAL MINERALS MINISTERIAL MEET**

వాషింగ్టన్ డీసీలో అమెరికా  ఆర్థిక మంత్రి  స్కాట్ బెస్సెంట్ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కీలక ఖనిజాల మంత్రుల స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్నారు. అరుదైన ఖనిజ మూలకాలతో సహా కీలక ఖనిజాల ప్రపంచ సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ...

**BYTE - VAISHNAW**

**NSD**

**PREZ-WISHES**

ఈరోజు నుండి ప్రారంభం కానున్న లోహ్రి, మకర సంక్రాంతి, పొంగల్, మాఘ్ బిహు పండుగల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగలు దేశ సుసంపన్నమైన వ్యవసాయ సంప్రదాయాలకు ప్రతీకలని , జాతీయ ఐక్యతను చాటిచెబుతాయని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించడానికి అహర్నిశలు శ్రమించే రైతుల కష్టానికి , అంకితభావానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ పండుగలు ఒక గొప్ప అవకాశమని రాష్ట్రపతి అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుపుకునే ఈ ఉత్సవాలు ప్రకృతి పట్ల మనకున్న కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరుస్తాయని అన్నారు. సమాజంలో ప్రేమ , ఐక్యత మరింత పెంపొందాలని , తద్వారా అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యులయ్యేలా స్ఫూర్తి కలగాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

**NSD**

## IMD-WEATHER

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో ఈరోజు దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని తెలుపుతూ భారత వాతావరణ శాఖ 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్ , జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ , ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన శీతల

గాలులు వీచే అవకాశం ఉంది. జమ్మూ కాశ్మీర్ , లడఖ్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, బీహార్, పశ్చిమ బెంగాల్ , సిక్కిం రాష్ట్రాల్లో శనివారం వరకు దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరాఖండ్‌లో ఈరోజు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదై , తీవ్రమైన చలి ఉంటుందని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది.

**NSD**

**16TH-IRENA**

వ్యవసాయం, ఆహార వ్యవస్థల్లో పునరుత్పాదక ఇంధనాన్ని అనుసంధానించడానికి భారత్ ప్రయత్నిస్తోందని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. ఐరీనా , ఆహార, వ్యవసాయ సంస్థ FAO నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ జోషి... భారతీయ రైతులు ఆహారం , స్వచ్ఛ ఇంధనం రెండింటినీ అంది స్తున్నారని అన్నారు. PM-KUSUM పథకం ద్వారా దాదాపు పది లక్షల సోలార్ పంపులను ఏర్పాటు చేశామని , అలాగే 1.1 మిలియన్ల గ్రిడ్-కనెక్టెడ్ పంపుల ద్వారా 10 వేల 200 మెగావాట్లకు పైగా స్వచ్ఛ ఇంధన సామర్థ్యాన్ని సాధించామని తెలిపారు. సమావేశ ప్రారంభోత్సవంలో ఐరీనా డైరెక్టర్ జనరల్ - ఫ్రాన్సిస్కో లా కెమెరా మాట్లాడుతూ ... స్వచ్ఛ ఇంధనం దిశగా సాగుతున్న ప్రపంచ పరివర్తన అనివార్యమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 1,500 మందికి పైగా మంత్రులు , ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. అబుదాబిలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ 16వ ఐరీనా సదస్సు నిన్న ముగిసింది.

**NSD**

**BS** **DP-1** **13-01-2026**

**VP - DRUGS**

Vice President CP Radhakrishnan today said that the vision of a Viksit Bharat can only be realized when the youth of the country is drug free, healthy and purpose-driven. Mr Radhakrishnan said this while addressing University of Delhi's Drug Free Campus Campaign in the National Capital. The Vice President said that the campaign aligns strongly with the

government's Nasha Mukt Bharat Abhiyan. He underlined that substance abuse is a social challenge, a public health concern and a threat to country's demographic dividend.

Mr Radhakrishnan highlighted that it is the need of the hour for everyone to keep themselves away from drugs. He also stressed on the need to rise against drug abuse and spread awareness amongst everyone against the use of drugs. Mr Radhakrishnan said that drugs also spoil the physical and mental health of the people.

**(BYTE - CP Radhakrishnan)**

**<><>BHANU/DIPENDRA/1156**

Prime Minister Narendra Modi has said, the combination of Digital India, startup growth, and youth participation is reshaping the country's future. Speaking at the final session of Viksit Bharat Young Leaders Dialogue 2026 in New Delhi yesterday the Prime Minister said, the country is witnessing rapid growth across creative and technology-driven sectors, powered largely by young innovators and entrepreneurs. He said, Digital India has created a whole new community of creators and is driving the unprecedented rise of the 'Orange Economy', covering culture, content and creativity.

**[S/B-PM MODI-ORANGE ECONOMY-28 SECS]**

**BS DP-I 13.01.2026**

**RAJNATH-MEDICAL CAMP**

Defence Minister Rajnath Singh today addressed the inaugural ceremony of the Multi-Speciality Joint Services Medical Camp in Lakshadweep through video conference. Speaking on the occasion, the Defence Minister said, this large scale medical camp being organised by the Indian Navy highlights the government's commitment to bringing quality health care closer to citizens in remote areas. He said that the comprehensive screening, early diagnosis, timely medical advice, medical interventions and free distribution of medicines would contribute to long-term health benefits for the island community.

**(BYTE-RAJNATH SINGH)**

**<https://x.com/rajnathsingh/status/2010939647829094496?s=20>**

**<><><>SAKLEN/1112**

**TRIPTI MP-II 13.01.2026**

**VAISHNAW - CRITICAL MINERALS MINISTERIAL MEET**

Union Minister Ashwini Vaishnaw, participated in the Critical Minerals Ministerial meeting hosted by United States Treasury Secretary Scott Bessent in Washington, DC today. The meeting focused on strengthening global supply chains for critical minerals, including rare earth elements. On the occasion, Mr. Vaishnaw said, this is very important for countries like India, where manufacturing especially electronics is growing quickly.

**(BYTE - VAISHNAW)**

https://x.com/ANI/status/2010899107318263892?s=20

**MAYUR/ANI/0818**

**TRIPTI: DIVYA MP-I 13.01.2026**

**GUJ-AMIT SHAH VISIT**

Union Home and Cooperation Minister, Amit Shah is on a three day visit, to Gujarat from today. During the visit, Mr Shah is scheduled to inaugurate several development projects and participate in the Uttarayan festivities across the state.

On the first day of his visit today, Mr. Shah will inaugurate a newly constructed Sports Complex at the Arts and Commerce College in Mansa in Gandhinagar. Later, he will perform the ground-breaking ceremony for the BSL-4 Biotechnology Research Centre under the State Science and Technology Department in Pethapur. In the afternoon, the Home Minister will lay the foundation stone for a Pharmaceutical Academy of Global Excellence at Sanathal in Ahmedabad. The day’s engagements will conclude in Anand, where he will attend the 15th Convocation of Charotar University and offer prayers at the Santram Temple.

Tomorrow, on the occasion of Uttarayan, Mr. Shah will begin his day by seeking blessings at the historic Shree Jagannath Temple in Ahmedabad. He will later join party workers and citizens at various locations within his constituency to celebrate the kite festival. On the final day of his tour, the Union Minister will attend a ceremony in Ahmedabad for the release of the 'Adi Shankaracharya Samagra Granthavali', published by the Sastu Sahitya Mudranalaya Trust.

**<><><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/0730**

**TRIPTI MP-I 13.01.2026**

**PREZ-WISHES**

President Droupadi Murmu has extended greetings to the citizens on the occasion of Lohri, Makar Sankranti, Pongal and Magh Bihu to be celebrated from today. In her message, the President said that these festivals symbolise the country's rich agricultural traditions and reflect its spirit of national unity. President Murmu noted that they highlight India's vibrant and diverse cultural heritage.

The President also said that these occasions provide an opportunity to salute the hard work and dedication of the country's farmers, who tirelessly work to feed the nation. President Murmu added that festivals celebrated across different parts of the country express collective gratitude towards Mother Nature. On the auspicious occasion, the President expressed hope that the spirit of love and solidarity in society would continue to grow stronger, inspiring everyone to work together towards building a prosperous nation.

**<<<>>> SAKLEN/ 0758**

**TRIPTI: DIVYA MP-I 13.01.2026**

**GUJ-SHIVRAJ SINGH CHOUHAN**

Union Minister of Agriculture and Farmers' Welfare and Rural Development, Shivraj Singh Chouhan, will participate in the 'Atmanirbhar Hanol Mahotsav-2026' in Gujarat today. The festival is being organized at Hanol village, located in the Palitana taluka of Bhavnagar district. The village has gained national attention as a model of self-reliance and rural transformation, developed through the dedicated efforts of Union Minister Dr. Mansukh Mandaviya, who was born in Hanol.

Mr. Chouhan's visit is aimed at promoting the 'Hanol Model' as an inspiring example of Mahatma Gandhi's vision of 'Gram Swaraj' and Prime Minister Narendra Modi's 'Adarsh Gram' initiative throughout the country.

During the day-long event, the Union Minister will engage in direct dialogues with farmers, women from Self-Help Groups, and the youth to discuss agricultural innovation and the development of a self-reliant village economy. The minister is scheduled to visit various exhibitions and participate in sessions focused on social empowerment and rural development alongside Dr. Mandaviya and other distinguished guests.

**<><><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/0805**

**BHUPENDRA : SAPNA DP-II 13.01.2026**

**16TH-IRENA**

The sixteenth session of the International Renewable Energy Agency Assembly concluded on January 12th, following three days of deliberations that saw record participation of more than 1500 ministers, senior officials, business leaders and partners from around the world, underscoring the agency's growing role in global energy policy.

Opening the assembly, IRENA Director-General Francesco La Camera said the global transition to clean energy cannot be reversed and urged countries to strengthen their renewable energy strategies not only to address climate change, but also to boost economic growth, security and competitiveness. He said the economic strength of the future will depend on delivering clean, safe and affordable energy at the lowest possible cost, and that countries that move early will gain lasting productivity advantages. During the session, members adopted the agency's work programme and budget for 2026-27, endorsed its medium-term strategy, and reaffirmed support for IRENA's mandate, which now includes one-hundred-and-seventy-one members.

India featured prominently at the assembly, with Union Minister for New and Renewable Energy Pralhad Joshi highlighting the country's efforts to integrate renewable energy into agriculture and food systems. Addressing an inter-ministerial dialogue convened by IRENA and the Food and Agriculture Organization, Joshi said Indian farmers were increasingly becoming providers of both food and clean energy through the expansion of distributed renewable solutions. He said India's PM-KUSUM scheme had installed nearly one million standalone solar pumps and solarised more than 1.1 million grid-connected pumps, adding over 10,200 megawatts of clean capacity. Joshi said renewable energy offered a unified response to challenges of energy access, climate action and rural livelihoods, and reaffirmed India's readiness to deepen partnerships and scale solutions as part of the global energy transition.

**<><>VINOD KUMAR/DUBAI//MAIL/1045 HRS.**

**TRIPTI MP-I 13.01.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for dense to very dense fog conditions in Delhi, Haryana,

Chandigarh and Punjab today. Cold wave conditions are expected over parts of Himachal Pradesh, Jharkhand, Odisha, Rajasthan, West Uttar Pradesh, Haryana, Chandigarh, Delhi, and Punjab.

Dense fog condition is likely to prevail over Jammu and Kashmir, Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Chandigarh, Haryana, Rajasthan, Delhi, Bihar, Sub-Himalayan West Bengal and Sikkim till Saturday. The IMD said, Uttarakhand is expected to witness a cold day today. The Met Department also forecast thunderstorms and lightning today in places over Tamil Nadu, Puducherry and Karaikal.

Minimum temperature over Northwest India is likely to witness no significant change during the next 3 days. The weather agency said that the minimum temperature in Gujarat and Maharashtra is expected to witness a gradual rise by 2-3 degrees Celsius during the next 2 days.

**PRIYA/0647**